## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 105

# సిలువ విజయము ద్వారా మన యొక్క విమోచనా దీవెనలు

## (Our Redemptive Blessings Through the Victory of the Cross)

పరి యోహాను 19:30, "యేసు ఆ చిరక పుచ్చుకొని, సమాప్తమైనదని చెప్పి తన తలవంచి ఆత్మను అప్పగించెను".

"నేను ఎల్లప్పుడు చెప్పియున్నాను. నేను రెండు తరగతుల ప్రజలను కలుసుకొని యున్నా ఒకరు మూల సిద్ధాంతవాదులు, మరొకరు పెంతికొస్తువారు, మూలసిద్ధాంత వాదులు, లేఖనములను చదివి వారిస్థానమేమిటో గుర్తిస్తారు. వారంటారు, "మంచిది, మనము దేవునియొక్క కుమారులమైయున్నాము". వారు దానిని నమ్ముతారు. అవునండి. కాని దానితో వెళ్ళు ఏ విశ్వాసము వారికి లేదు. అయితే పెంతికొస్తువారికి ఎంతో విశ్వాస మున్నది, మరియు వారు దేవునియొక్క కుమారులమై యున్నారని వారికి తెలియదు. అది ఒక మనిషి బ్యాంకులో డబ్బు కలిగి యున్నట్లువలె యున్నది, కాని అతడు చెక్క వ్రాయలేదు. మరియు మరొకరు చెక్కును వ్రాయగలరు, కాని వారికి బ్యాంకులో డబ్బులేదు.

మీరు ఎన్నడైనా సరిగ్గా దానిని ఏకముగా చేసినట్లైతే, స్త్రీలు మరియు పురుషులు దానిని గ్రహించువరకు! నిజముగా పరిశుద్ధాత్మలోనికి బాప్తిస్మము పొందియున్న మీరు, ఆనవాలు ప్రదర్శించబడుటను మీరు చూస్తారు (నిర్గ 12:13). దేవుడు వాగ్దానము చేసియున్న విమోచనా దీవెనలన్నిటికి నీవు హక్కును కలిగి యున్నావు. ఆయన వాగ్దానము. చేసిన సమస్తము నీదైయున్నది. కదలని నీయొక్క విశ్వాసముపై, ఆయన యొక్క వాక్యముపై, నీవు ప్రార్థించుచుండగా, నీయొక్క ఆనవాలును పట్టుకొనియుండుము. ఆయన వాక్యము. నందలి విశ్వాసము... (1)

ఇప్పుడు హెబ్రీ 12:24లో క్రొత్తనిబంధనలో రక్తము శ్రేష్ఠమైన సంగతులను మాట్లాడుటను మనము కనుగొంటాము. రక్తము మాట్లాడుచున్నది. అలాగైతే రక్తము ఒక స్వరమును కలిగియున్నది. మరియు రక్తము యొక్క స్వరము ఆయన వాక్యమే. హల్లెలూయ. అదియే అది నిజమో లేక తప్పో చెపుతుంది. రక్తము యొక్క స్వరము

ద్వారా వాక్యము గుర్తించబడుతుంది. రక్తము యొక్క స్వరము పరిశుద్ధాత్మయై యున్నాడు. అదే జీవమును. తెస్తుంది. అది జీవమైయున్నది, మరియు అది వాక్యమునకు జీవమును తెస్తుంది. (రోమా 8:11) ఆమెన్. ఆమెన్. ఆమెన్.

నిశ్చయముగా, రక్తము మాట్లాడుతుంది. అది శ్రేష్ఠమైనదానిని మాట్లాడుతుంది. పాతనిబంధనలో రక్తము దోషారోపణనుగూర్చి మాట్లాడినది, క్రొత్తనిబంధనలో రక్తము విమోచననుగూర్చి మాట్లాడుతుంది. పాతనిబంధనలో అది మరణమును గూర్చి మరియు దుఃఖమును గూర్చి మాట్లాడియున్నది. క్రొత్తనిబంధనలో అది పునరుత్థానమును గూర్చి మరియు జీవమును గూర్చి మాట్లాడుచున్నది. అది స్వస్థతను గూర్చి మాట్లాడుచున్నది. అది సంతోషమును గూర్చి మాట్లాడుచున్నది. అది శక్తిని గూర్చి మాట్లాడుచున్నది. అది జీవమును గూర్చి మాట్లాడుచున్నది. అది పరలోకమును గూర్చి మాట్లాడుచున్నది. అదే రక్తము నేలమీద చిందించబడినపుడు, అది చనిపోయిన తన సహోదరుని గూర్చి పిలిచి యున్నది, లేక అతనిని చంపివేసిన అతని సహోదరుని కొరకు పిలచియున్నది. (ఆది. 4:8-12). యేసు క్రీస్తుయొక్క రక్తము మనపాపములన్నిటిని కప్పివేయును, మరియు శాంతిని గూర్చి, పునరుత్థానమును గూర్చి, శక్తిని గూర్చి, జీవమునుగూర్చి మరియు స్వస్థతను గూర్చి మాట్లాడు చున్నది. మరియు రక్తము దేనికొరకు చిందింపబడియున్నదో, ఆ విమోచనా దీవెనలన్నింటికొరకు, అది మనకొరకు మాట్లాడుచున్నది. నిశ్చయముగా, రక్తము మాట్లాడును. (2)

ఇప్పుడు, గుర్తుంచుకోండి. ప్రతి విమోచనాదీవెన ఇదివరకే కొనుగోలు చేయబడి యున్నది. వెల చెల్లించబడియున్నది, అక్కడ నీవు ఎన్నడైనా దానిని పొందు ఒకే ఒక మార్గమున్నది, దానిని నమ్మి మరియు అంగీకరించుటయే. ఆయన మన ఒప్పుకోలునకు ప్రధానయాజకుడై యున్నాడు (హెబ్రీ 1:14-16; హెబ్రీ 7:18-19), ఆయన దానిని మనకు చేసియున్నాడని మొదటగా దానిని మనము ఒప్పుకొను వరకు, ఆయన మనకు ఏ కార్యము చేయలేదు. మరియు తరువాత మనము దానిని ఒప్పుకొన్నప్పుడు, దానిమీదకు వెళ్ళి పనిచేయుటకు, మరియు దానిని తిన్నగా చేయుటకు, అప్పుడు ఆయన ఒక ప్రధాన యాజకుడై యున్నాడు.

ఒక మధ్యవర్తియై యున్నాడు. కాబట్టి ఈ దినమున ఆయనయొక్క కృప మరియు కనికరమును బట్టి, ఆయన మనకు సమృద్ధియైన కృపను అనుగ్రహిస్తావని, మనము దేవునియందు నమ్మకముంచి యున్నాము. మరియు ఇప్పుడు, గుర్తుంచుకోండి, నీవు తప్పక దానిని అంగీకరించవలసి యున్నది (యోహాను 1:12-13), (3)

ఈ దినమున, ఆ వర్తమానమును నమ్మునటువంటి యదార్ధమైన హృదయముల కొరకు వెతుకుచున్నది, అది పరిశుద్ధాత్మయై యున్నది. బైబిలులోని సమస్తము, ఆయొక్క విశ్వాసికొరకే వాగ్దానము చేయబడినది, మరియు నీవు దానిని దానియొక్క సంపూర్ణతలో అంగీకరించినప్పుడు, మరియు నీవు దానిని చేస్తావని దేవునికి తెలుసు, ఆయన దానికొరకు నీకు సంక్షిప్తరూపము నిచ్చును. మరియు అప్పుడు నీయొక్క సొత్తుగా వాగ్దానము చేయబడిన ప్రతివాగ్దానమును, నీకు బ్రతికింప చేయుటకు అక్కడ పరిశుద్ధాత్ముడున్నాడు.

"నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును" (యోహాను 14:12). "నమ్మినవారి వలన ఈ సూచకక్రియలు కనబడును" (మార్కు 16:17). అది నిశ్చయతయై యున్నది ఒక గుంపు ప్రజలు ఏకముగా కూర్చొని యుండుట మనము చూసినపుడు, మరియు ఈ సూచనలు వారిని ప్రత్యక్షపర్చు చున్నప్పుడు, అది నిశ్చయతయై యున్నదని, వారు దేవునియొక్క సొత్తుయై యున్నారని అక్కడ దానిని సత్యమని ఋజువు చేయుటకు సంక్షప్త రూపమున్నది. ఆమెన్. లోకము యొక్క కార్యములనుండి, దేవునియొక్క వాగ్దాన కార్యములకు మనము ఇదివరకే లేపబడి యున్నాము. మనము దానిని ఎప్పుడో చేయబోవుటకాదు; మనము అదియేయై యున్నాము. అదే మూలముల యున్నవి.

దేవుని యొక్క ఆత్మ నీ మీదికి వచ్చినపుడు, అప్పుడు నీవు నిజముగా దేవుడు మాట్లాడిన మరియు దేవునియొక్క గుణలక్షణములలో ఒకటైయున్నావు. ఇప్పుడు నీవు అలా కానియెడల, నీవు తిరుగులాడుచూ, విచారముగా యుంటావు, ఇటు అటు పరుగెత్తుతావు, మరియు సమస్తము చేస్తావు, మరియు ఎన్నడూ సత్యమును గూర్చిన అనుభవనములోనికి రాలేవు (2 తిమోతి 3:7). నీవు వారిలో ఒకడివై యున్నట్లైతే, అతిత్వరగా పాతసంగతులన్నియూ గతించిపోతాయి, చూడు,

నీవు క్రొత్తవాడవవుతావు, మరియు రక్షణప్రణాళిక ముగించబడినది. దేవుడు ఎన్నడైనా నీ గురించి మాట్లాడిన ప్రతిమాటను చేయటానికి, లోబడటానికి నీవు సిద్ధమవుతావు, చూడు, నీవు ఆయన వాక్యమునకు లోబడతావు, ఆ ఒడంబడిక యొక్క సంక్షిప్త రూపమునకు హక్కుపత్రము నీకు చెందియున్నది. అప్పులన్నియూ చెల్లించబడి యున్నవి. పెంతికొస్తు దినములవలె, అది అంతయూ కొట్టివేయబడినది (4)

మరణముపై విజయము విశ్వాసమైయున్నది. విశ్వాసమే పాపముపై విజయమై యున్నది. విశ్వాసమే రోగముపై విజయమైయున్నది. విశ్వాసమే చింతపై విజయమై యున్నది. విశ్వాసమై నిరాశపై విజయమైయున్నది. (1 యోహాను 5:4), (5)

అందుచేత కల్వరి సిలువనొద్ధ ఏమి సంభవించియున్నది?

యేసుక్రీస్తులో ఆయన రక్తము ద్వారా మనము విమోచనను కలిగియున్నాము, ఆయన కృపా మహదైశ్వర్యమునుబట్టి మన పాపములకు క్షమాపణను కలిగి యున్నాము. (ఎఫెసీ 1:7; కొలస్సీ 1:14; హెబ్రీ 9:11-12). ఆయన తన స్వరక్తములో మన పాపములను కడిగియున్నాడు (ప్రకటన 1:5; యిర్మీయా 31:34; యోష 43:25) మరియు మనయొక్క అతిక్రమములన్నిటిని ఆయన క్షమించి యున్నాడు (కీర్త 103:1-3). ఒకగొప్ప ప్రాముఖ్యమైన విషయమేమనగా, కల్వరి అనగా మనకు మరియు ప్రపంచమునకు భావము ఏమనగా అది ఒకేసారి శాశ్వితముగా పాపముయొక్క ప్రశ్న పరిష్కరించబడి యున్నది. (1యోహాను 3:9; 1 యోహాను 5:18; 1 పేతురు 1:18-19; రోమా 8:3-4).

యేసుక్రీస్తు మనలను మనకు వ్యతిరేఖముగాయున్న ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించియున్నాడు. ఆయన మనకొరకు భాషముగా చేయబడుట ద్వారా ఏలయనగా అది ఈలాగు వ్రాయబడియున్నది. "మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును. శాపగ్రస్తుడని వ్రాయబడియున్నది. ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రహాము పొందిన ఆశీర్వచనము యేసుక్రీస్తు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమైమనలను ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి. విమోచించెను" (గలతీ. 3:13-14).

యేసుక్రీస్తు – మనకు వ్యతిరేఖముగా వ్రాయబడిన విధివ్రాతలను తుడిచి వేసెను – మన ఋణమును చెల్లించివేసెను మనకు వ్యతిరేఖముగా యున్న వాటిని మార్గమునుండి.. తీసివేసి, సిలువలో మేకులతో కొట్టెను (కొలస్సీ 2:14).

యేసుక్రీస్తు– పాపము యొక్క జరిమానాను చెల్లించెను; పాపము వలన వచ్చు. జీతము పరిష్కరించడినది, పాపము వలన వచ్చు జీవితము మరణము (రోమా 6:23). మనిషి పాపమునుబట్టి దోషిగా కనబడ్డాడు, మరియు పాపము జరిమానాయై యున్నది, ఆ ఋణమును ఏమనిషియు చెల్లించలేదు (రోమా 3:23–27). జరిమానా ఎంతో గొప్పగా యున్నది, చివరకు ఆ పాపముయొక్క జరిమానాను ఏ ఒక్కరూ చెల్లించలేకపోయారు.

"ఏలయనగా అందరూ పాపముచేసి దేవుడనునుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23–24), మనమందరము పాపములో పుట్టి, అతిక్రమములో రూపుదిద్దబడి, అబద్ధములాచుడూ ఈ లోకములోనికి వచ్చియున్నాము (యెషయ 61:6; రోమా 3:4). అందుచేత మనలో అక్కడ ఏ ఒక్కరునూ యోగ్యులము కావు, కాబట్టి ఆయన దానిని తానే స్వయముగా చేసియున్నాడు. ఒకే ఒక్కరు (ఒకే మనిషి) ఎన్నడూ పాపము చేసియుండలేదు, అందుచేత ఆయన మాత్రమే మనకు బదులుగా వెలను చెల్లించియున్నాడు. ఇది స్వయముగా ఆయన కుమారునిలో యున్నదేవుడే. ఏలయనగా ఆయన దేవునియొక్క కృపనుబట్టి మన అందరి కొరకు మరణమును రుచిచూచెను (హెబ్రీ 2:9), శిక్ష అమలు చేయబడినది. మనము స్వతంత్రులమై యున్నాము! మరణము అనగా భావము దేవునినుండి వేరగుట, "నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యి వినడాడితివి?" అని ఆయన బిగ్గరగా అరచినపుడు, ఆయన మనకు బదులుగా తండ్రినుండి భయంకరముగా వేరై పోయెను. (మత్తయి 27:46). ఆయన, పాపములేని మనిషి, దేవుడులేని ఒక మనిషివలె, అతి ఘోరమైన పాపవలె అక్కడ వ్రేలాడుచుండెను, ఆ విధముగా మనము చూడగలుగు నట్లుగా. ఆయన మనలను ఎన్నడూ విడువడు, ఎన్నడూ ఎడబాయడు (యెషయా 53:6; యె 18:20; రోమా 6:23; హెబ్రీ 13:5–6; రోమా 8:38–39),

బైబిలు చెప్పియున్నది, "అందరూ పాపముచేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23-24), మనమనందరము పాపములో పుట్టి, పాపములోనే రూపుదిద్దబడి, అబద్దములాడుచూ లోకములోనికి వచ్చి యున్నాము. (యెషయ 61:5; రోమా 3:4). కాబట్టి అక్కడ మనలో ఒక్కరము యోగ్యులము కాదు. కాబట్టి ఆయన స్వయముగా తానే దానిని చేసియున్నాడు. ఒకే ఒక్కరు (ఒకే మనిషి) ఎన్నడూ పాపము చేసియుండలేదు, అందుచేత ఆయన మనకు బదులుగా వెలను చెల్లించగలిగెను. ఇది ఆయన కుమారునిలోయున్న దేవుడే స్వయముగా, ఏలయనగా దేవుని కృపనుబట్టి ప్రతిఒక్కరి కొరకు మరణమును రుచి చూసెను (హెబ్రీ 2.9), శిక్ష (ఆయన మీద) అమలు చేయబడినది. తె॥తే॥దారుడు, మనము స్వతంత్రులమైనాము! మరణమనగా భావము దేవుని నుండి వేరగుట, "నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యి విడనాడితివి", అని ఆయన వేదనతో కేకలు వేసినపుడు, ఆయన మనకు బదులుగా క్రూరమైన ఎడబాటును తండ్రి నుండి పొందెను (మత్తయి 27:46). ఆయన, పాపము లేనివానిగా, ఒక దేవుడులేని వానిగా, ఒక అధముడైన పాపివలె, మనము చూడ గలుగునట్లు ఆయన వ్రేలాచుచుండెను (యెషయా 53:6; యెహె 18:20; హెబ్రీ 13:5-6; రోమా 8:38-39).

బైబిలు చెప్పియున్నది. "మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీదపడెను", (యెషయ 53:5) శిక్ష ఏమైయున్నది, జరిమానా?- ఆయన చేదైన శ్రమ మరియు చనిపోవుట! యేసు మన తీర్పును ఆయనమీద వేసుకొనెను- దేవుని ఉగ్రత ఆయన మీద కుమ్మరించబడి యున్నది. మన తరపున మరణమును రుచిచూచునంతవరకు, బైబిలు చెప్పుచున్నది. పాపము వలన జీవితము మరణము, యేసు ఉన్నతమైన వెలను మన పాపముకొరకు చెల్లించియుండెను! వెల ఏమైయున్నది? ఒక నిష్కళంకమైన గొర్రెపిల్లయొక్క యోగ్యమైన, ప్రశస్తమైన రక్తము. అది దేవుని యొక్క సొంతరక్తమై యుండెను; యేసు దేవునియొక్క గొర్రెపిల్లగా తన పరిశుద్ధమైన దైవరక్తమును చిందించెను, దేవుడే ఒక గొర్రెపిల్లగా (యోహాను 1:29). దేవుడే స్వయముగా క్రీస్తులో యుండి లోకమును తనతో సమాధానపర్చు కొనుచుండెను. యేసు మనకొరకు పాపముగా చేయబడెను (2 కొరింథీ 5:18-21).

పాతనిబంధనలో ఆ వెల ఒక నిర్దోషమైన రక్తపరిహారమై యున్నది. యింకనూ దానిద్వారా ఏవిధమైన విమోచనా లేక విడుదల లేదు, కాని కేవలము అది అక్కడ చేయబడిన పాపముయొక్క దోషారోపణను కప్పుచున్నది (హెబ్రీ 9:12–14; 1 పేతురు 2:22–24; యెహెజ్కేలు 18:20 అయితే యేసు ప్రతిఒక్కరి కొరకు మరణమును రుచిచూసెను (హెబ్రీ 2:9), ఆయన మరణము ద్వారా మరణమునే స్వయముగా నాశనము చేసెను, మరియు ఆయన కుటుంబమునకు జీవమును అక్షయతను తెచ్చెను (2 తిమోతి 1:10).

ఎవరునూ యోగ్యులుకారు, ఏ ఒక్కరునూ వెలను చెల్లించలేదు, కారణము అందరును పాపముచేసి మరణమును అచ్చియుండిరి యేసు మాత్రమే పాపములేని దేవుని గొర్రెపిల్లయై యున్నాడు. మరియు ఆయన మాత్రమే యోగ్యుడిగా కనబడి యున్నాడు (ప్రకటన 51–6). యేసు క్రీస్తు – మన అతిక్రమములన్నిటిని క్షమించి, మన అందరిని ఏకముగా బ్రతికించియున్నాడు (కొలస్సీ 2:13; కీర్తన 32:1–2).

యేసుక్రీస్తు ద్వారా, దేవుడు తనతో తాను మనలను సమాధానపర్చుకొని యున్నాడు. వారి పాపములను వారిపై ఆయన మోపలేదు; మరియు సమాధానపర్చు వాక్యమును మనకు అప్పగించియున్నాడు (2 కొరింథీ 5:18–20). ఒకే శరీరములో సిలువ ద్వారా యూదులు మరియు అన్యులు సమాధానపర్చబడియున్నారు (ఎఫెసీ 2:16; రోమా 5:10–11), యేసుక్రీస్తు– ఆయన సిలువ రక్తముద్వారా మనకు సమాధానమును సిద్ధపరచి యున్నాడు. అన్నిటిని స్వయముగా ఆయనతో, ఆయన ద్వారా సమాధానపర్చు కొనియున్నాడు. (కొలస్సీ 1:20; ఎఫెసీ 2:14–15). యేసుక్రీస్తు ద్వారా మనము ఆ ప్రియుని ద్వారా క్షమించబడియున్నాము (ఎఫెసీ 1:6; 2 500 4:1).

యేసుక్రీస్తు – వారి జీవితకాలమంతయూ మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించెను (హెబ్రీ 2:15), పాతనిబంధన పరిశుద్ధులను సహితము మరణము యొక్క చెరసాలనుండి, పాతాళమునుండి విడిపించి యేసు వారిని తనతో కూడా మహిమకు తెచ్చినట్లుగా (ఎఫెసీ 4:7–8; రోమా 8:1–2; యోహాను

5:24). వాక్యమును దానియొక్క సంపూర్ణతలో అంగీకరించినవారు స్వతంత్రులవుతారు. ఏలయనగా కల్వరిలో ఇదివరకే వాక్యమునకు (యేసు) తీర్పు తీర్చబడియున్నది.

యేసుక్రీస్తు ఆయన మరణము ద్వారా, మరణము యొక్క శక్తిని అనగా సాతానును ఆయన నాశనము చేసెను (హెబ్రీ 2:14); అది దేవుని యొక్క కృపద్వారా ప్రతి మనిషి కొరకు ఆయన తప్పక మరణమును రుచిచూచునట్లు, (హెబ్రీ 2:9), సాతాను యొక్క శక్తి విరుగగొట్టబడియున్నది.

యేసుక్రీస్తు మనయొక్క మనస్సాక్షిని ఆయన యొక్క సొంతరక్తము ద్వారా శుద్ధిచేసెను, తన్నుతాను కళంకము లేకుండా దేవునికి అర్పించుకొనుట ద్వారా, నిత్యమైన ఆత్మను తెచ్చియున్నాడు (ఆయన లేకుండా మనము చేయునవి మృతమైన క్రియలే) (హెబ్రీ 9:14; హెబ్రీ 6:1). మనము సత్క్రియలు చేయుటకు క్రీస్తుయేసులో సృజించబడిన వారమైయున్నాము. (ఎఫెసీ 2:10; రోమా 4:3-5).

యేసుక్రీస్తు మనము ఇంకనూ పాపులమై యుండగా మనకొరకు చనిపోయెను. ఇప్పుడు మనము ఆయన రక్తమువలన నీతిమంతులుగా తీర్చబడి, ఆయన ద్వారా దేవుని యొక్క ఉగ్రతనుండి రక్షించబడియున్నాము (రోమా 5:8-9). యేసుక్రీస్తు - మన అతిక్రమ క్రియలనుబట్టి ఆయన గాయపర్చబడెను, మన దోషములనుబట్టి ఆయన నలుగగొట్టబడెను. మన సమానార్ధమైన శిక్ష ఆయన మీద పడెను, మరియు ఆయన పొందిన దెబ్బలుచేత మనము స్వస్థత నొందియున్నాము (యెషయా 53:5-6; 1 పేతురు 2:24). యేసు మన యొక్క రోగములను, వ్యాధులను, ఇబ్బందులను, చింతలను బాగుచేసియున్నాడు. (కీర్తన 103:3).

యేసుక్రీస్తు - నిశ్చయముగా ఆయన మన రోగములను ధరించెను, మన వ్యసనములను వహించెను (యెషయా 53:4). యేసుక్రీస్తు ఒక్క అర్పణద్వారా, శుద్ధీకరించబడిన వారిని శాశ్వితముగా సంపూర్ణులుగా చేసెను (హెబ్రీ 10:14; మత్తయి 5:48), అందుచేత, మనము పరిపూర్ణులమగుటకు సాగిపోదము (హెబ్రీ 6:1), యేసుక్రీస్తు మనము పుత్రస్వీకారము పొందునట్లుగా, ధర్మశాస్త్రము క్రిందయున్న

మనలను విమోచించి యున్నాడు. అలాగుననే మనమును, మనము పిల్లలుగా యున్నప్పుడు, మనము దాస్యము క్రింద లోకము యొక్క మూలపదార్థములు క్రింద యుండి యున్నాము. (గలతీ 4:1-5), ఇప్పుడు మనము దత్తత ఆత్మను పొంది యున్నాము, అందుచేత మనము అబ్బా, తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము (రోమా 8:15). ఇప్పుడు మనము దేవుని యొక్క కుటుంబమునకు చెందియున్నాము (ఎఫెసీ 1:5; రోమా 8:23).

యేసుక్రీస్తు - మనము దేవుని యొక్క నీతిగా మారునట్లు, మనకొరకు సంపూర్ణముగా దేవుని యొక్క నీతిని నెరవేర్చెను, శరీరమును బట్టిగాక ఆత్మనుబట్టి నడుచువారు (రోమా 8:1-4). యేసుక్రీస్తు ఆ శరీరమును అర్పించుట ద్వారా ఒక్కసారే మనలను శుద్ధిచేసెను (హెబ్రీ 10:10, యోహాను 17:16-19, 1 కొరింథీ 1:30-31) ఆయన ప్రజలను తన స్వరక్తముతో శుద్ధిచేసెను (హెబ్రీ 13:12).

యేసుక్రీస్తు - పాపపుశరీరము నాశనము చేయబడునట్లు, మనయొక్క పాప పురుషుడు ఆయనతో సిలువ వేయబడియున్నాడని మనకు తెలుసు, అట్లు ఇకమీదట మనము పాపమును తప్పక సేవించకుండునట్లు (రోమా 6:6-11), అది నమ్మకమైన న మాటయైయున్నది. ఏలయనగా మనము ఆయనతో చనిపోయినట్లైతే, మనము ఆయనతో కూడా జీవిస్తాము (2 తిమోతి 2:11). క్రీస్తు యొక్క సిలువ ద్వారా, మన ప్రాచీనపురుషుడు, ఇంకా మన (మొదటి) భర్తగా పిలువబడినవాడు (రోమా 7:1-6), ఆయనతో నిలువచేయబడియున్నాడు. మనపాత సంఘుశాఖా సంబంధమైన భర్త (అదే మన పాత స్వభావము, ఆయనతో చనిపోయియున్నాడు. (గలతీ (6:14), మరియు మనము ప్రభువైన యేసు క్రీస్తుతో తిరిగి నిలుపవేయబడి యున్నాము.

యేసుక్రీస్తు తన స్వరక్తము ద్వారా మనకు ఒక మార్గమును సిద్ధపర్చి యున్నాడు. ఆవిధముగా మనము ఆయనను వెంబడించి, యేసురక్తము ద్వారా అతిపరిశుద్ధ స్థలములో ప్రవేశించడము (హెబ్రీ 10:19-20 - పరిశుద్ధత మార్గము ద్వారా (యెషయ 35:8-10),

యేసుక్రీస్తు మనకు అద్భుతమైన, మహిమకరమైన జీవితమును ఇచ్చి యున్నాడు, దేవుని యొక్క తత్తరణము కల్వరి సిలువలో బ్రద్దలైనది, మరియు ఆయన యొక్క దైవస్వభావము. ఆయన రక్తములోనుండి బయటకువచ్చి, ఆయన ఆత్మద్వారా నిజమైన విశ్వాసులకు ఇవ్వబడియున్నది. అదియే పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము (యోహాను 11:25-26. యోహాను 3:16, యోహాను 5:24).

యేసుక్రీస్తు సిలువ మీద ఆయన మరణము ద్వారా దేవునితో వారసులుగా మరియు క్రీస్తుతో జతవారసులుముగా చేసియున్నాడు. నిబంధన ఇచ్చినవాని మరణము ద్వారా, ఇప్పుడు నిబంధన సంపూర్ణమైన అమలులో యున్నది (హెబ్రీ 9:15-18: రోమా 817 గలతీ 21-9).

చక్రాల కుర్చీలో కూర్చొన్న వానికంటే మీలోయున్నవాడు గొప్పవాడు, మీలో యున్నవాడు. గొప్పవాడు; చక్రాల కుర్చీలో కూర్చొన్న వానికంటే, కాన్సర్ కంటె మీలో యున్నవాడు గొప్పవాడు. మీ వ్యాధికంటే మీలో యున్నవాడు గొప్పవాడు, దయ్యము నీ మీద యుంచు దేనికంటెయైనను, మీలోయున్నవాడు గొప్పవాడు. "లోకములో యున్నదానికంటే, మీలో యున్నవాడు గొప్పవాడు" (1యోహాను 1:4). ఆయన గొప్పవాడు.. అవును. ఆయన మనలో యున్నాడు, అదే క్రీస్తు (రోమా 837). ఆయన మనకొరకు ప్రతి శత్రువును జయించిన జయశాలియై యున్నాడు. ఆయన భూమిమీద యున్నప్పుడు, ఆయన పాపమును జయించియున్నాడు, ఆయన రోగమును జయించియున్నాడు. ఆయన మరణమును జయించియున్నాడు. ఆయన పాతాళమును జయించియున్నాడు, ఆయన సమాధిని జయించియున్నాడు, మరియు ఇప్పుడు ఆయన మనలో జయశాలిగా జీవించు చున్నాడు! ఆయన రోగమును, పాతాళమును, మరణమును, సమాధిని జయించియున్నాడు. మరియు మనలను వాటన్నిటి నుండి స్వతంత్రులుగా చేయుటకు మనయొద్దకు వచ్చి యున్నాడు. మరియు మీలోయున్నవాడు గొప్పవాడు, మీ మీద అబద్ధములను యుంచువాని కంటే. అవును! "ఈ లోకములో యున్న వానికంటె మీలో యున్నవాడు గొప్పవాడు". (6)

నేను దయ్యమును గద్దిస్తాను. సాతానా, నీవు కేవలము అబద్ధము తప్ప ఏమియు కాదు, మరియు జీవించుచున్న పునరుద్ధానుడైన యేసుక్రీస్తు యొక్క లేఖనము

ఋజువు ద్వారా నీవు బహిర్గతము చేయబడ్డావు. దేవునియొక్క లేఖనము ఋజువు ద్వారా నీవు బహిర్గతము చేయబడ్డావు. దేవునియొక్క మహిమార్ధమై, సజీవ దేవుని ద్వారా నీకు ఆజ్ఞాపించు చున్నాను, వారిని విడిచి వెళ్ళిపొమ్ము.

ఇప్పుడు మీయొక్క స్వస్థతను అంగీకరించినవారందరూ మీయొక్క కాళ్ళపై నిలబడి చెప్పండి. "ఏమి సంభవించినప్పటికి లెక్కకాదు, అది ఎంత సమయము పట్టినప్పటికి, లెక్కకాదు, నేను తప్పక నమ్ముచున్నాను, నేను ఇంకనూ బాగుపడబోవు చున్నానని ఎరుగుదును. నా హృదయమంతటితో నేను దానిని అంగీకరించు చున్నాను".

ఇప్పుడు మీయొక్క చేతులను పైకెత్తండి! "ప్రభువా నీకు వందనములు". దేవునికి మహిమ! అది బాగున్నది, ఆయనకు స్తుతి చెల్లించండి!. ఇప్పుడు మీయొక్క చేతులను. ఎత్తి మీ స్వస్థతకొరకు ఆయనను స్తుతించండి! (7)

ఇప్పుడు, ప్రభువా, ఈ సవాలు కలుసుకొన్నది. సాతాను, వాడు ఒక పెద్ద అబద్ధికుడు, ఒక దేవుని యొక్క బిడ్డపైవాడికి అధికారములేదు. వాడు ఓడిపోయిన వాడు. (కొలస్సీ 213-15). యేసుక్రీస్తు, ఒకే ఆరాధన స్థలము, ఒకే నిజమైన నామము, వాడిని కల్వరిలో ఓడించియున్నాడు. ఆయన ప్రతిరోగమును, ప్రతి వ్యాధిని ఓడించి యున్నాడని, ఆయన యొక్క రక్తమును ఇప్పుడే తిన్నగా అన్వయించు చున్నాము. ఈ శ్రోతలను విడిచిపెట్టుమని నేను సాతానును పిలుచుచున్నాను. యేసుక్రీస్తు నామములో ఈ ప్రజలలో నుండి బయటకు రమ్ము, మరియు వారు స్వతంత్రులుగా వెళ్ళుదురుగాక. (8)

ఇప్పుడు రోగులైన మీరు, ఇక్కడ అవసరతలో యున్నవారు, దేవుడు ఇదివరకే మీయొక్క స్వస్థతను కొనుగోలు చేసియున్నాడు. మీలో ప్రతిఒక్కరూ, ఇదివరకే స్వస్థపడి యున్నారు. స్వస్థత ఎలాటిది అనగా, అది కల్వరిలో ఒక ముగించబడిన ఉత్పత్తియైయున్నది. దేనికొరకు క్రీస్తు చనిపోయియున్నాడో అది కల్వరిలో ముగించబడి యున్నది, అక్కడే ప్రతి. విమోచనాదీవెన యున్నది. వెల చెల్లించబడి యున్నది. సాతాను కేవలము నీతో అబద్ధమాడు చున్నాడు. యేసు జీవించుచున్నాడు! (9)

సాతానా, నీవు ఇక ఎంతమాత్రము వారిని పట్టుకొనియుండలేవు. ఇప్పుడే వారు. దేవునియొక్క పిల్లలైయున్నారు. అది నేను మీ ముందుకు తెచ్చుచున్నాను. ఇప్పుడు వారు దేవునికి చెందినవారు, వారి జీవితము పైనుండి నీ చేతులను తీసివేయుము. నేను వారిని ఆయన కొరకు ఇచ్చుచున్నాను. కల్వరిలో క్రీస్తు యొక్క ప్రేమకు వారిని నేను బహుమానముగా ఇస్తున్నాను. నేను వాదనలో నిన్ను సవాలు చేయుచున్నాను. నీకు ఏ విధమైన చట్టపరమైన శక్తిలేదు. నీకు వారిపై ఏశక్తియు లేదు. మొదటి స్థానములోనే నీకు అది లేదు. నీవు కేవలము వారికి అబద్ధమును చెప్పుచున్నావు. క్రీస్తు కల్వరిలో నీ యొక్క సర్వమును చించివేసియున్నాడుబీ నీవు ఎన్నడైనా కలిగియున్న ప్రతిశక్తిని చించివేసి యున్నాడు; నీవు ఒక అబద్ధికుడవు తప్ప మరి ఏదియు కాదు; మేము నీవు అబద్ధికుడవని పిలుస్తాము. ఇప్పుడు వీరు దేవుని యొక్క పిల్లలైయున్నారు. (10)

సాతానా, దేవుని యొక్క సంఘముగా మేము నీతో తిన్నగా మాట్లాడు చున్నాము. నీవు దయ్యానివి, ఒక బాధించువాడవు. మరియు నీయొక్క అబద్ధపు ఆత్మచేత దేవుని యొక్క సేవకులను బంధించియున్నావు. కాబట్టి మానవులుగా నీకు వ్యతిరేకముగా మాకు ఏ శక్తియూ లేదు. కాబట్టి ఒక సంఘము పేరిట లేక సంస్థ పేరిట మేము నీతో తలపడుటకు వచ్చుట లేదు. వారు ఓడిపోయారు.

అయితే మా జయశాలియైన యేసుక్రీస్తు నామములో మేము నీతో తలపడుచున్నాము. ప్రజలముందు మేము ఆయన యొక్క నామమును ఆయన యొక్క సన్నిధిలో, రోగములను జయించినవానిగా మరియు ప్రతివ్యాధిని ఆయన పాదముల క్రిందయుంచి ఆయనకు నమస్కరించుచున్నాము. మరియు ఆయన యొక్క సేవకులముగా ఆయనయొక్క ఆజ్ఞను నెరవేర్చుచున్నాము. యేసుక్రీస్తు నామములో మేము నీకు ఆనపెట్టుచున్నాము, వీరిలో ప్రతిఒక్కరిని విడిచిపెట్టుము. రోగులపై చేతులను ఉంచుటద్వారా మేము ఆయన యొక్క ఆజ్ఞను వెంబడించు చున్నాము. మరియు వారు స్వస్థతనొందుదురు (మార్కు 16:17-18). ఏలయనగా మేము యేసుక్రీస్తు నామములో మాట్లాడుచున్నాము. (11)

తండ్రివైన దేవా, దానిలోనే మాయొక్క పూర్తి జీవితము చుట్టబడియున్నది. కారణము అది నీవైయున్నావు, మరియు నీవు మాయొక్క జీవమైయున్నావు. ఇప్పుడు నేను మాట్లాడియున్న ఆనవాలును ఇక్కడ కొందరు పట్టుకొనియున్నా, ప్రభువా, వారు ఆ ఆనవాలును కలిగియున్నారు. మరియు ఇంకనూ వారు రోగులుగా యున్నారు. మరియు దేవుడు వారికి అనుగ్రహించిన హక్కులను గూర్చి నేను వారితో మాట్లాడి, వారిని ప్రోత్సహించ గోరుచున్నాను, వారికి ధైర్యమును ఇవ్వగోరు చున్నాను. వారు దయ్యమును ఓడించు హక్కును కలిగియున్నారు. వాడు ఇదివరకే ఓడించబడి యున్నాడు. వాడు వారితో అబద్ధమాడుచున్నాడు. నేను వారిని నీవారని చెప్పుచున్నాను, తండ్రీ. (12)


Reference:
[1] "The Token", (64-0208), par. 161-162
[2] "The Token" (63-1128E), par. 167-168.
[3] "Calling Jesus On The Scene" (64-0319).
[4] "The Easter Seal" (65-0410), par. 118-120, 128.
[5] "Faith Is Our Victory" (58-1004), par. 21.
[6] "He That Is In You", (63-1110E), par. 194-195.
[7] "The Presence Of God Unrecognized", (64-0618), par. 235-237.
[8] "God's Chosen Place of Worship" (65-0220), par. 130.
[9] "Speak To This Mountain", (57-1215). par. E-38.
[10] "The Mark Of The Beast And The Seal Of God" (61-0216), par. E-80. [11] "Show Us The Father", (61-0521), par. E-110.
[12] "Despirations" (63-0901E), par.40.


Spiritual Building Stone No. 29 (4th Update 2014) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany,

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala,
(Via) G. Konduru, Krishna Dist, A.P.,
Pin-521 230. Cell: 96033 51718.
(First Print: January 2015, 1000 copies)